యూపీఎస్ విధానం ఆమోదయోగ్యంకాదు

విశాలాంధ్ర-పొందూరు: కేంద్రప్రభుత్వం క్యాబినేట్లో ఆమోదించి తీసుకువస్తున్న నూతన పించను విధానమైన కేంద్రీకృత పెన్షన్ విధానం (యూపీఎస్) ఉద్యోగులకు, ఉ పాధ్యాయులకు ఏమాత్రం ఆమోదయోగ్యమైన విధానం కాదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షు లు మజ్జి మదన్మోహన్ శ్రీకాకుళం, విజయనగరం జిల్లా కార్యదర్శులు దుంగ వీరయ్య, ఎలకల రమణ అన్నారు. రాష్ట్రనాయకత్వం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ విధానాలు స్థానంలో పాత పింఛను విధానాన్ని అమలుచేసి ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కు లు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు ఎం. రమణారావు, పి. తేజేశ్వరరావు. రాష్ట్ర కౌన్సిలర్ కె. విజయ్కుమార్. జి. సిగడాం మండల అధ్యక్షులు, కాయల రమణ, నాయకులు పి. అప్పారావు. డి. శ్రీనివాసరావు, జి. నివాసరావు, బస్వా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను పట్ల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-రణస్థలం: తుఫాను సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వేట సామాగ్రి ఇల్లు నివాసాలు భద్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఆదివారం రణస్థలం మండలం ఎన్జీఆర్ పురం పంచాయతీ పోతయ్య పేటను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి తీర ప్రాంతాన్ని పరిశీలించారు. తుఫాన్ ప్రభావం తీవ్రతరంగా ఉన్నందున మత్స్యకారులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులు కలెక్టర్ కి వివరించారు కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు సంబంధించి కొన్ని సూచనలను తాహశీల్దారు తెలియజేశారు. కొందరు ఇతర ప్రాంతాలకు చెందిన వారు సముద్రంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నరని గ్రామస్తులు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్ తో పాటు కొవ్వాడ ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, తాహశీల్దారు ప్రసాద్ రావు ఇద్దరు సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎస్‌జిఎఫ్ సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బదకల అప్పారావు కు ఎస్ జి ఎఫ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బతకల అప్పారావు కడుపులో గడ్డ ఏర్పడి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నాడు. కడుపులో ఇన్ఫెక్షన్ ఏర్పడి పరిస్థితి విషమంగా మారింది. ప్రస్తుతం శ్రీకాకుళంలో మెడికవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. తక్షణమే ఆపరేషన్ కు సుమారు 3 లక్షలు వరకు ఖర్చు అవు తుందని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. గ్రామ యువత ఎస్ జి ఎఫ్ సంస్థ దృష్టికి తీసుకు రావడంతో వారి కుటుంబానికి తక్షణ సహాయంగా ఎస్ జి ఎఫ్ సంస్థ నుంచి 8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర- శ్రీకాకుళం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలకు సోమవారం సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి, రీజినల్ ఇంటర్మీడియట్ అధికారికి తగిన ఆదేశాలు జారీ చేశారు.

డా. కుమార్ నాయక్ కు ఉద్దాన బంధు అవార్డు ప్రదానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక సౌజన్యంతో ఆదివారం మండలం డోకులపాడులో నిర్వహించిన సాహితీ సదస్సులో డాక్టర్. కుమార్ నాయక్ ను "ఉద్దాన బంధు" అవార్డుతో సత్కరించారు. ఉద్దాన ప్రాంతంలో జానపదాలకు జీవం పోస్తూ, సాహితీ మిత్రులకు ప్రోత్సహిస్తూ, కళాకారులతో, కవులతో, మమేకమై కళలను, కళాఖండాలను, కవులను, కళా సంపదను, పోషిస్తూ, ప్రోత్సహిస్తూ ఉద్దానముతో అనుబంధం పెంచుకున్న కుమార్ నాయక్ కు ఉద్దాన బంధు అవార్డు రావడం పట్ల సభలో పాల్గొన్న రచయితలు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డోకులపాడు సర్పంచ్, వడ్డీ .సరిత కరుణకుమార్, వేదిక అధ్యక్ష, కార్యదర్శులు లండ. రుద్ర మూర్తి, కుత్తుమ.వినోద్, సిక్కోలు వేదిక అధ్యక్షులు రాపాక .ధనరాజు, సాహితీ వేత్త, వ్యాఖ్యాత బమ్మిడి. సుబ్బారావు, జన జాగృతి వ్యవస్థాపకులు తే ప్పల. కృష్ణమూర్తి, సాహితీవేత్తలు పువ్వల. శివ జ్యోతి, వంకల, రాజారావు, గ్రామ బాధ్యులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానంను వెంటనే పునరుద్ధరించాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కి ఎపిసిపీఎస్ ఈఏ వినతి

విశాలాంధ్ర-పోలాకి: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఎ.పి.సి.పీ. ఎస్.ఈ.ఏ నాయకులు రెడ్డి సూరిబాబు, తలగాన చంద్రశేఖర్, బాడాన రాజు, యు.శ్రీనివాసరావు లు సీపీఎస్ విధానం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎ.పి.సి.పీ.ఎస్.ఈ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తలగాన చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కు సహకరించాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీని గత ప్రభుత్వం తప్పిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజు, జిల్లా కౌన్సిలర్ యు. శ్రీనివాసరావు లు సీపీఎస్ విధానం వలన కలిగే అనర్ధాలను గౌరవ శాసన సభ్యుని దృష్టికి తీసుకువెళ్లారు. పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయం ను అంగీకరించే స్థితిలో ఉద్యోగులు లేరని వారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్ష ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని వారు ఆయనను కోరారు. గౌరవ శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణ కు తన వంతు ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.పీ.ఎస్.ఈ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తలగాన చంద్రశేఖర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజు, జిల్లా కౌన్సిలర్ యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవో 117ని రద్దు చేయాలి

ఎమ్మెల్యే రమణమూర్తికి వినతిపత్రం ఇచ్చిన యుటిఎఫ్ ప్రతినిధులు

విశాలాంధ్ర-నరసన్నపేట: జి.వో నెం-117ని రద్దు చేయాలని యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రాత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి నరసన్నపేట నియోజకవర్గ ఉపాధ్యాయులుతో కలిసి, జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జివోను రద్దు చేస్తామని చెప్పారని, దీని ప్రాప్తికి వెంటనే జివోను రద్దు చేయాలని కోరారు. ప్రతీ గ్రామంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకూ ఉండేటట్లు ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. అలాగే రాష్ట్రమంతటా ఒకే సిలబస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులను మెధడాలజీ పేరుతో వర్క్ అడ్జస్ట్మెంట్ చేయటం సరికాదన్నారు. ఖాళీ స్థానాల్లో పదోన్నతల ద్వారా భర్తీ చేయాలని [illegible], ఉపాధ్యాయుల డిమాండ్లకు ఎమ్మెల్యే, రమణమూర్తి స్పందించి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రితో మాట్లాడి, మీ హామీలు నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు, కె.వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజాపు దమయంతి, పోలాకి మండల అధ్యక్షులు, ఎస్.రాజేష్, కార్యదర్శి, పి.ఉమా భాస్కర్, నరసన్నపేట కార్యదర్శి, కె.ఆదినారాయణ, ఏ.ఆర్.ఆర్.భూషణరావు, సునీల్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకుంటున్న స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఆపదలో ఉన్నవారిని లక్ష్యంగాచేసుకొని సంత బొమ్మాళి మండలం బడేకుప్పన్నపేట కేపి స్పందనఫౌండేషన్ సంస్థ అదుకుంటుంది. ఇందులో భాగంగా, మలగాం పంచాయతీ, సూరడవానిపేటకు చెందిన పరిమల్లి కొర్లమ్మ, గతకొన్నాళ్లుగా అక్యూ ట్యూబర్ క్యులోసిస్ వ్యాధితోబాధపడుతూ మంచానికే పరిమితమైనస్థితిలో, కుటుంబపోషణ కొరకు ఒకనెలకుసరిపడా25కేజీలబియ్యం,25 రకాలనిత్యావసరవస్తువులు, మందులు కొనుగోలుకు,మూడువేలరూపాయలు అందజేశారు. కార్యక్రమంలో, అధ్యక్షులు షణ్ముఖ మాస్టర్,నరసాపురం సర్పంచ్, దుక్కభూషణరెడ్డి, మలగంమాజీసర్పంచ్,బుచ్చమురళి,మాజీఉప సర్పంచ్ దేపల్లి కామయ్య, శిమ్మన్న, శివారెడ్డి, మల్లేసు, దేపల్లినాగరాజు,దేపల్లిఅప్పలస్వామి పాల్గొన్నారు. అలాగేసంత బొమ్మాళి గ్రామానికి చెందిన గోటివాడప్రసన్నకుమార్ పెయింటింగ్ పనిచేస్తూ,పరంజిపైనుంచి కిందకిపడిపోవడంతో ఎముకలు విరిగిపోయాయి. ఆపరేషన్ కిఆరోగ్యశ్రీ వర్తించినా,ఒక బోనిస్టాఇంజెక్షన్ ఏడువేల రూపాయలుఖరీదు, కుటుంబంపోషణ కష్టమవటం తో,స్పందన ఫౌండేషన్ ను ఆశ్రయించగా, బాధితుడికి రూ.10వేలు అందజేసారు.

శంకుస్థాపనకే పరిమితమైన బైదిలాపురం వంతెన

విశాలాంధ్ర-జలుమూరు: వంశధార ప్రధాన ఎడమ కాలువపై కరకవలస బైధిలాపురం ప్రాంతాల వద్ద గతంలో ఉన్న వంతెన కూలిపోవడంతో దాని స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నాటి స్థానిక శాసనసభ్యులు మాజీ ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ 2023 ఏప్రిల్ 12న శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో 1.33 కోట్లు డి ఎం ఎఫ్ నిధులు మంజూరు చేశారు. పదవులు పోయి ప్రభుత్వాలు మారినా నేటికీ ఆ వంతెన నిర్మాణం పూర్తికాలేదు. జలుమూరు సారవకోట మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగపడిన ఈ వంతెన కూలిపోవడం ప్రజల ప్రయాణానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పరిశీలించి ఈ వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కోనో వీడరింగ్తో శ్రీ వరి సాగులో లాభాలు

విశాలాంధ్ర -ఆమదాలవలస: చేపేనపేట క్లస్టర్ నిమ్మ తొర్లాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి నక్క చిరంజీవి ఆధ్వర్యంలో సొంత పొలంలో తక్కువ ఖర్చుతో శ్రీ వరి సాగు విధానాన్ని చేపట్టారు. ఇందులో కలుపు నివారణకు మరియు నేలలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి అధిక పిలకలు పెరిగేందుకు గాను కోనో వీడర్ ఉపయోగ పడుతుంది. ఈ విధానం కోనో వీడర్ ద్వారా చేయడం వల్ల కూలీలు సంఖ్య తగ్గించ వచ్చునని యూనిట్ ఇన్చార్జి చిరంజీవి రైతులకు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేందుకు ఈ విధానం రైతులకు మేలు చేస్తుందని వివరించారు.

సిపిఐ దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి

పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నిత్యవసర వస్తువుల ధరలపై 6వ తేదీ వరకు జరిగే ప్రచార, నిరసన కార్యక్రమాలను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్ లో నిరసన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ను ఆదివారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు చుక్కల నుంటుతున్నాయని, కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని అన్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని, దీనికి తోడుగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేకసార్లు పెంచి సామాన్య ప్రజలను నడ్డి విరిచే విధంగా ప్రభుత్వాలు పాలిస్తున్నాయని విమర్శించారు. ఒకవైపు కొత్త రేషన్ కార్డులు మంజూరుకు జనాభా లెక్కల తో ముడిపెడుతూ, మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ధించుకోవాలని నిబంధనలు పెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6 వ తేదీ వరకు ప్రచార, నిరసన కార్యక్రమాలు జరుగుతాయని అని తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ధరల స్థిరీకరణకు బడ్జెట్లో తగు నిధులు కేటాయించి,సక్రమంగా వినియోగించాలని కోరా రు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరిచి, కేరళ తరహాలో నిత్యవసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌక డిపోల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేయాలని, జనాభా గణన నిర్వహించాలనే డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొజ్జాడ యుగంధర్, కొన్న శ్రీనివాసరావు సిపిఐ నాయకులు కె. వసంతరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

- టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతి శంకర్



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. సముద్ర తీర ప్రాంతాలైన బందరువానిపేట, మత్స్యలేశం తదితర గ్రామాల్లో ఆదివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారులు బోట్లు, వలలను సురక్షిత ప్రాంతానికి తరలించాలని చెప్పారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు మరో రెండు రోజులపాటు వేటకు వెళ్లొద్దని ఆమె సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అనారోగ్యం బారిన పడితే వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమెతోపాటు గార మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టీడీపీ హయాంలోనే పారిశుధ్య కార్మికులకు న్యాయం

విశాలాంధ్ర-నరసన్నపేట: గత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలోనే పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచి, న్యాయం జరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో నరసన్నపేట మేజర్ పంచాయితీకి చెందిన పారిశుధ్య కార్మికులు తమ వేతనాలు పెంచిన కారణంగా ఎమ్మెల్యే, రమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు ఎల్లప్పుడూ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వలసల నివారణ పై ప్రత్యేక దృష్టి

- మత్స్యశాఖ కమిషనర్ డోల శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వలసల నివారణ పై ప్రత్యేక దృష్టి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందజేసేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని మత్స్యశాఖ కమిషనర్ డోల శంకర్ ఐఎఫ్ఎస్ అన్నారు. మత్స్యశాఖ కమిషనర్ డోల శంకర్ వారి పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఆగష్టు 31, సెప్టెంబర్ 01 రెండురోజులు పర్యటించారు. మత్స్య శాఖ ఉపసంచారకులు కమిషనర్ గారికి పుష్పగుచ్ఛంతో ఆహ్వానం తెలిపారు. ఆగష్టు 31వతేది శనివారం మత్స్యశాఖ సిబ్బందితో ప్రత్యేకమైన సమీక్ష నిర్వహించి వారితో మత్స్యకారుల అభివృద్ధికి, వలసలు నివారణకి కావలసినటువంటి చర్యలు విషయమే వారితో ముఖాముఖిలో పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దగనగలవాని పేట సముద్ర తీర ప్రాంతాలను పర్యటించి మత్స్యకారులతో వారిని ముఖాముఖిలో పాల్గొని వలసలనివారణ నిమిత్తం కావలసినటువంటి చర్యల విషయమై వారితో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వలసల నివారణ పై ప్రత్యేక దృష్టి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందజేసేలా చర్యలు చేపట్టానున్నట్లు ఆయన చెప్పారు. కేరళలో నడుపుతున్నటు వంటి బోట్ హౌసింగ్ గాని డ్యూయల్ బోట్ల ద్వారా స్కోడా డైవింగ్, సముద్రంలో వివిధ రకమైన టూరిజం యాక్టివిటీలపై వారితో చర్చించి వారికి బలోపేతం చేసేందుకు కావలసినటు వంటి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వలసలు నివారణకు కావలసిన ఉద్యోగ కల్పన కూడా కల్పిస్తామన్నారు. ఆన్ బోర్డ్ పై ఫుడ్ రెస్టారెంట్స్ ఏ విధంగా పెట్టి టూరిస్ట్ ని ఎట్రాక్ట్ చేయాలి వారికి కావలిసినటువంటి ప్రతి ఒక్క స్కిల్స్ ని డెవలప్ చేసేందుకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వినూత్న మైన పథకాలు ప్రవేశపెడతా మన్నారు. వలసలు నివారణకు అలంకరణ చేపల పెంపకము, స్థానికంగా టూరిజం డెవలప్ చేయడము ఈకోటూరిజం ద్వారా సస్టైనబుల్గా గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారులు కావలసిన ఉద్యోగ కల్పన చేయటం, స్థానికంగా ఉన్న సివిడ్ కల్చర్ గాని, ఆక్వాకల్చర్ని గాని వినూత్నమైన పద్ధతుల్లో ఆచరించి అత్యధికంగా లాభం పొందేదందుకు కావలసిన చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు తెలియజేశారు. తొలుత ప్రభుత్వం చేప పిల్లల పెంపకం కేంద్రం ఆవరణలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ తప్పక ఒక మొక్క నాటాలని ఆ మొక్కను మహావృక్షం చేసే భాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఫిషరీస్ డిడి పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఎఫ్డీఓ కే. గంగాధర్ రావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ ఫర్ ఇన్నోవేటివ్ టెక్నాలజీ అసిస్టెంట్ డైరెక్టర్, హెచ్ఓడీ వై. సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ బర్రి రామారావు, ఎంపీటీసీ అమ్మోజిరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలు జరిపితే కేసులు తథ్యం



విశాలాంధ్ర-పొందూరు: అంగడిలో ఆల్కహాల్ అమ్మకాలు ముఖ్యంగా దాబాలలో, పెట్రోల్ బంకు, సమీపాలలో అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం తప్పదని పొందూరు ఎస్సై వి. సత్యనారా యణ హెచ్చరించారు. మండలంలో పెట్రోల్బంకు నిర్వాహకులు, దాబాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పెట్రోల్బంకులు, దాబాలలో విధిగా సీసీ కెమారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలకు అతిక్రమిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. మొండిగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ లోని వర్షం నీటి ని మళ్లింపు...

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్రమైన హిర మండలం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎబి రహదారి పై శుక్రవారం నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్డు పై వర్షం నీరు చేరడంతో హిరమండలం మేజర్ పంచాయతీ ఈఓ వై ఎస్ ఆర్ మూర్తి పంచాయతీ సిబ్బందితో వెళ్లి వర్షం నీటిని చెరువు లోకి మళ్ళించినట్లు ఆదివారం సాయింత్రం ఈఓ మూర్తి తెలిపారు. ఎప్పుడు వర్షం పడిన ఇక్కడ ఎబి రహదారి పై గోతులు ఎక్కువ గా ఉండడం వల్ల నీరు చేరి వాహనరాకపోకలు కుచాలా ఇబ్బంది కలుగుతుందని ప్రతీ సారి ఇలా తాత్కాలిక పరిష్కారం చేయవలసివస్తుందని ఈఓ తెలిపారు. ఎబి రహదారి ఆర్ అండ్ బి శాఖ కు సంబందించినది పంచాయతీ లో ఉండడం వల్ల ఈ సమస్యను పరిష్కారం చేయవలసివస్తుందని తెలిపారు. జూనియర్ అసెస్టెంట్ ఎ నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

మృతదేహం గుర్తింపు



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : బాహుదా నదిలో ఈదుపురం వంతెన వద్ద పోలీసులకు లభించిన మృతదేహాన్ని గుర్తించారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు ఆ మృతదేహం పట్టణంలో మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిగా కనుగొన్నారు. పట్టణంలో నివశిస్తున్న సువ్వారి నరసింహరాజుగా గుర్తించామని, గతంలో వారి కుటుంభం ఆమదాలవలస కొర్లకోట నుండి వలస వచ్చి స్థానికంగా ఉంటూ తల్లిదండ్రులు చనిపోయాక సోదరుడు బాలాజీతో కలిసి ఉండేవాడు. అతను కూడా ఐదేళ్ళ క్రితం కేన్సర్‌తో చనిపోయిన తర్వాత మృతుడు మతిస్థిమితం కోల్పోయి స్థానికంగా దుఖాణాల్లో పనులు చేసుకుంటుండేవాడు. ప్రమాదవశాత్తు నదిలో పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నామని, మృతదేహాన్ని వెలికి తీసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలపడంతో మృతుని వదిన స్వాతి అతన్ని గుర్తించారని ఎస్సై తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

సిపియస్ రద్దు చేసి మాట నిలబెట్టుకోండి : ఎస్టీయూ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సిపిఎస్ రద్దు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆదివారం ఎస్టీయు శ్రీకాకుళం జిల్లా శాఖ కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఒక వైపు వాతావరణం అనుకూలించక పోయిన ఎస్టీయుసిపియస్ అమలు తేదీని నిరసిస్తూ బ్లాక్ డేగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిపియస్ చందాదారుల పెన్షన్ తమకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఈ పథకం వల్ల పదవీ విరమణ అనంతరం తమ బ్రతుకులుకు భరోసా లేదని గగ్గోలు పెడుతున్న ఉద్యోగ లోకానికి మెరుగైన పథకాన్ని తెస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఇన్నాళ్లు ఉన్న ప్రభుత్వాలు మిమ్మల్ని నిర్లక్ష్యం చేశాయని మీకు పదవీవిరమణ తరువాత మంచి ఊరట కల్గించే మెరుగైన పెన్షన్ తెచ్చామంటూ వండి వార్చిన జిపియస్ పథకం అంత ఉత్తమ పథకం అయినప్పుడు మరి పథకాన్ని ముందు ప్రజాప్రతినిధులుకు అమలు చేసి తరువాత ఉద్యోగులుకు అమలు చేస్తే బాగుండేదని అన్నారు. జిల్లా అధ్యక్షులు యస్.వి.రమణ మూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రస్తుత ఉన్న జిపియస్ పథకాన్ని సమీక్షించి మెరుగైన పెన్షన్ తీసుకొస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడు నెలలు కావస్తున్న ఇంతవరకూ పింఛను పథకంపై ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు. ఉద్యోగ సంఘాలతో సమావేశం కూడా ఏర్పాటు చేయలేదని వాపోయారు. సామజిక పింఛను పథకంలో ఎరియర్లు కూడా ఇచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగులు పెన్షన్ పై ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తక్షణం సిపియస్ రద్దు చేసి పాతపెన్షన్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎస్టీయు దశల వారీ ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఏపీసిపియస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, ఏపీసిపియస్.యు.యస్ జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి భాస్కరరావు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.ధర్నాలో ఎస్టీయు సీనియర్ నాయకులు జి.రమణ, పి. రామకృష్ణ, చింతాడ సూర్యారావు, చింతల రామారావు, బి. శ్రీధర్, బి. సత్యం, కె. శ్రీనివాసరావు, తేజ ఎస్టీయు శ్రేణులు, పెద్దఎత్తున సిపియస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోజుకో పెన్షన్ విధానంతో ఉద్యోగుల్లో అయోమయం



విశాలాంధ్ర-సోంపేట: సీపీఎస్, జిపిఎస్ యుపిఎస్ పేర్లుతో ప్రభుత్వాలు ఉద్యోగులను వంచిస్తున్నాయని ప్రత్యామ్నాయాలు లేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆదివారం సోంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఎపిటిఎఫ్ అధ్యక్షులు ఢిల్లీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోంపేట, కంచిలి, మందస మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు. సీపీఎస్ విధానం అమలు పర్చి 20 ఏళ్ల పూర్తయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో పై మూడు మండలాల ఏపీటీఎఫ్ ప్రతినిధులు జి.తిరుపతిరావు, ఆర్.కామరాజు, ఎ.షన్ముఖరావు, కిరణ్‌కుమార్, గోవిందరావు, కరుణాకరం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి ఎమ్మెల్సీ పరామర్శ



విశాలాంధ్ర-కవిటి: ఇటీవల జరిగిన ప్రమాదంలో కొత్తపుట్టుగ గ్రామమునకు చెందిన వైసీపి సీనియర్ కార్యకర్త సప్ప జగ్గారావు కుమారుడు సప్ప సిద్దు గాయపడి నడవలేని స్థితిలో ఉన్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆదివారం ప్రమాద బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్యఖర్చులు నిమిత్తం సప్ప సిద్దు కుటుంబానికి నర్తు రామారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వాయుగుండం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు వలన, ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్డిఓలతో ఆదివారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకున్నారు. నదులు, చెరువుల్లోని నీటి మట్టంపై ఆరా తీశారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలను సమీక్షించారు. వర్షాలు జిల్లాలో ఆదివారం కొంత తెరిపి నిచ్చినప్పటికీ, ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. దీని కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. మండల నోడల్ అధికారులు మండలాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. జి మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వెల్లడించే వరకు వేటకు వెళ్లరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. భారీ వర్షాల తదనంతర పర్యవసానాలపై వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామస్థాయి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు కాచి చల్లార్చిన మంచి నీటిని త్రాగాలని అందరికీ తెలియజేయాలి.సీజనల్ వ్యాధులకు గురికాకుండా వారిని చైతన్య పరచాలని తెలియజేశారు. అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది పట్టణాలలో గ్రామాలలో వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.

వినాయక చవితి మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-కవిటి: వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని ఇచ్ఛాపురం సిఐ చిన్నంనాయుడు ప్రజలకు సూచించారు. కవిటి పోలీస్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని హెచ్‌టిటిపిఎస్/గణేష్ ఉత్సవ్.నెట్‌కు కాని, ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్టు 30 అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 32 పోలీస్ యాక్టు ప్రకారం కాని లేదా బీఎన్ఎస్ సెక్షన్ 223 ప్రకారం ఆరు నెలల శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా లేదా రెండూ విధించబడతాయన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియో గించుకోవాలన్నారు.

మట్టి విగ్రహాలను ప్రాధాన్యత ఇవ్వండి

జె బి టి పాఠశాల వ్యవస్థాపకులు గాంధీ

విశాలాంధ్ర-జలుమూరు: ఈనెల 7 శనివారం జరిగే వినాయక చవితి పర్వదినం నాడు ప్రతి పల్లెలో మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సారవకోట మండలం అవలంగి గ్రామానికి చెందిన జె బి టి పాఠశాల వ్యవస్థాపకులు జోగుమహంతి మోహన్ గాంధీ అన్నారు. ఆదివారం విద్యార్థిని విద్యార్థులచే మట్టి విగ్రహాలు పట్టుకొని ఏ. బి. సి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యత ప్రజలకు వివరించారు. ఇతర విగ్రహాలను వినియోగించి కాలుష్యాన్ని పెంచకూడదని అన్నారు. కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలే సహకరిస్తాయని అన్నారు.

ధ్వజారోహణంపై ఆర్.ఎస్.ఎస్ శిక్షణ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఆదివారం ఆర్ఎస్ఎస్ సీతంపేట ఖండ, (విభాగం) సంబంధించి సీతంపేట, కొత్తూరు, భామిని మండలాల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ధ్వజారోహణ, సంఘ కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ వక్తలు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ప్రతిజ్ఞ , ధ్వజారోహణ ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆయనతోపాటు ఆర్ఎస్ఎస్ సీతంపేట ఖండ రావాడ సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజుకు జే.ఎస్.పి ఏర్పాట్లు

విశాలాంధ్ర-కొత్తూరు : జనసేనా అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సోమవారం (సెప్టెంబర్ 2 తేది) పుట్టిన రోజు సందర్భంగా కొత్తూరు మండలంలో జన సేన శ్రేణులు వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయించిందని ఆ పార్టీ సీనియర్ నా యుకులు జయరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 తేది పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల షెడ్యూల్ ఇది. మొక్కలు నాటడం, గ్రామ పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం పంచాయితీ పరిధిలో చేయాలి. కొత్తూరు కూడలిలో మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం, దిమిలి పంచాయితీ పార్టీ యువత నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం, గుణభద్ర ఆర్ ఆర్ కాలనీలో మెడికల్ క్యాంపు, తదిత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కొత్తూరు మండల ప్రతి జనసైనికులు అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు విజయవంతం చేస్తారని జే.ఎస్.పి. నాయకులు జయరాజ్ కోరారు.

ఎమ్మెల్యే మామిడిని కలసిన వైస్ ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర -కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కొత్తూరు వైస్ ఎంపీపీ సవర సావిత్రి ఆదివారం ఎంఎల్ఏ కార్యాలయంలో కలిశారు. కొన్ని సమస్యలను మండలంలో రాజకీయ లోటుపాట్లను ఎంపీపీ సావిత్రి వివరించడం జరిగింది. మండల అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆమె ఏం.ఎల్.ఏ మామిడి కు.విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అగతముడి బైరాగినాయుడు, మాజీ పిఏ.సిఎస్ చైర్మెన్ అగతముడి అరుణ్‌కుమార్, టీడీపీ నాయకులు అగతముడి మాధవరావు, మాతల గాంధీ, వలురౌతు వెంకటరావు, చొడవరపు లోకేశ్, ముగిలి కృష్ణ, టొంపల తిరుపతిరావు, చింతాడ కోటి, నాగల్ల అప్పన్న, నూలు స్వామి, బుచ్చి సోమేశ్, వలూరౌతు శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా యంగ్ స్టార్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పొందూరు : మండలకేంద్రానికి స్వచ్ఛంద సంస్థ యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాసా ఆనంద్మోహన్, గుడ్ల చంద్రశేఖర్లు ఎన్నికల అధికారుల సమక్షంలో ఆదివారం సంస్థ కార్యాలయంలో నిర్వహిం చిన ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బాసా ఆనంద్మోహన్, అధ్యక్షులుగా కె. శాంతా రాం, ప్రధాన కార్యదర్శిగా ఎ.చంద్రశేఖర్, ఉపాధ్యకులుగా పి. సూర్యప్రకాశరావు, సహాయ కార్యాదర్శిగా బి. శివకుమార్, కోశాదికారిగా కె. విజయకుమార్, కార్యవర్గ, సభ్యులను,ముఖ్య సలహాదారులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వార్డు సమస్యలపై ఎమ్మేల్యేకు వినతి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తన వార్డు పరిధిలో సమస్యలు అపరిష్కృతంగానే ఉంటున్నాయని, మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ఎన్నిసార్లు సమస్యలను ప్రస్తావించినా ప్రయోజనం లేకపోతుందని 11వ వార్డు కౌన్సిలర్ ఎమ్మేల్యే డాక్టర్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆదివారం ఎమ్మేల్యేను క్యాంప్ కార్యాలయం కలసి వార్డులో రోడ్ల దుస్థితిని వివరించి, నూతన రోడ్ల నిర్మాణం, సామాజిక భవన నిర్మాణాలకు వినతి పత్రాన్ని అందించారు.

వినాయక పూజా మండపాలకు అనుమతులు తప్పనిసరి

కాశీబుగ్గ సిఐ దాడి మోహనరావు

విశాలాంధ్ర-పలాస : వినాయక చవితి ఉత్సవాలకు, పూజ మండపాలకు అనుమతులు తప్పనిసరి అని, నిర్వాహకులు దీనిని గమనించాలని కాశీబుగ్గ సీఐ దాడి మోహన్ రావు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఆధార్ మరియు చిరునామా,ఫోన్ నెంబర్ లు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అలాగే పూజలు జరిగే రోజుల వివరాలు,విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం వాటి వివరాలు, విగ్రహం ఎత్తు, విగ్రహం తయారీకి వాడే పదార్థాలు, నిమజ్జన ప్రదేశం, తీసుకొని వెళ్ళే మార్గం తెలియజేయాలన్నారు. మార్గ మధ్యలో కరెంట్ వైర్ లు,చెట్లు అడ్డం లేకుండా కమిటీ చూసుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఉపయోగించే వాహనానికి సంబంధించి పత్రాలు, డ్రైవర్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవర్ వాహనం నడిపేటప్పుడు మందు సేవించకూడదని అన్నారు. డ్రైవరు వద్ద అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని, డి. జె.సౌండ్ సిస్టం తక్కువగా ఉన్న వాటికే అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. పూజ మండపం వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హుండీ రాత్రి సమయాల్లో మండపం వద్ద ఉంచ రాదన్నారు. నిమజ్జన సమయం లో ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా కమిటీ బాధ్యత తీసుకోవాలని, విగ్రహం నిమజ్జనం రాత్రి 11 గంటల లోపు ముగించాలన్నారు. రాజకీయ నాయకులు రెచ్చగొట్టే విదంగా ప్రవర్తించకూడదని, మండపాలకు పార్టీ రంగులు వేయకూడదన్నారు. సంబందిత శాఖల అనుమతులు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ వద్ద రిజిస్టర్ ఉంచడంతో పాటు విగ్రహం మండపం వద్ద తప్పని సరిగా రిజిస్టర్ ఉండాలని తెలిపారు.

ఘనంగా పవర్ స్టార్ జన్మదినోత్సవ వేడుకలు

- సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండేది మెగా అభిమానులే- తైక్వాండో శ్రీను

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం జిల్లాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గొర్లె కిరణ్ అండ్ టీం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాపూజీ కళా మందిర్ వద్ద ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పవర్ స్టార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పంపిణీ, మెగా డ్యాన్స్ పోటీలను ఏర్పాటు చేశారు. దీంతో ఒక్క రోజు ముందుగానే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు మొదలైనట్లయ్యాయి. జనసేన పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు,ప్రముఖ వైద్యులు డా.దానేటి శ్రీధర్ వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్, బలభద్రుని రాజా, బహుజన నేత డా.కంఠ వేణు, వైశ్యరాజు మోహన్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ, సామాజిక వేత్త గిడుతూరి వెంకటేశ్వరరావు తదితరులతో కలసి ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం జిల్లా నేతలు గొర్లె కిరణ్, పి. కిరణ్ రెడ్డి, బడే మోహన్, భవానీ, పెయ్యల చంటిల సారధ్యంలో మెగా ఫ్యామిలీ అభిమానులు రక్తదానం చేశారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆధ్వర్యంలో సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు డా.దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సినిమా రంగంలో పవర్ స్టార్ గా స్టార్ డమ్ దక్కించుకున్న పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో అనతికాలంలోనే తనదైన స్థానాన్ని ప్రజల హృదయాలలో సంపాదించుకున్నారు. ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన ఆయన డిప్యూటీ సిఎంగా

సుపరిపాలనను అందించే చర్యలు చేపట్టారన్నారు. రక్తదానం చేసిన దాతలకి, డాన్స్ పోటీలలో పాల్గొన్న విజేతలకి అతిధుల చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో వరం తనయులు వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్, ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ నాగభూషణరావు,ఈవెంట్ ఆర్గనైజర్ సాయిబాబా,ఎూక్స్ జెన్ కంప్యూటర్ సంస్థ అధినేత సిహెచ్ రఘునాధరావు,వ్యాపారవేత్తలు వైశ్యరాజు శ్రీవర్ధన్ ,సింహాద్రి కిరణ్ కుమార్ ,తంగుడు శ్యామ్ ,బరాటం సాగర్ ,ఎస్.వి.సి థియేటర్ మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పవన్ కళ్యాణ్ అభియాన సంఘం ప్రతినిధులు గొర్లె చంటి, విజయ్ ,అంబేద్కర్ ,అబ్బాస్ ,దుండు అప్పన్న,చిన్నా, రమేష్ ,మణి,తో పాటు రామ్ చరణ్ యువత ప్రతినిధులు గోవింద్, పంకు మురళీ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు తైక్వాండో నవీన్ ,సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ , కిరణ్ , వరుణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు శీర రాజులతో పాటు మెగా ఫ్యామిలీ హీరోల అభిమానులు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో శ్రీకాకుళంలో తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు జరుగగా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

విశాలాంధ్ర-టెక్కలి: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని టెక్కలి ఎస్ఐ వి వెంకటరమణ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఆర్ ఆర్ ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ట్రిబుల్ ఆర్ ప్రోపరేటర్స్ నరేష్, వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5కే పరుగు పందాన్ని ఎస్ఐ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఆర్ ప్రోపరేటర్ నరేష్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం చేసి నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక యువతకు ప్రోత్సహిస్తూ ఈ 5కే పరుగు పందాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ పందానికి నలుమూలల నుండి సుమారు 40 నుండి 50 మంది యువత పాల్గొన్నారని తెలిపారు. యువతకి డిఫెన్స్ వైపు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కి వెళ్లాలనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని, అంతేకాకుండా 5కె రన్ కారణంగా ఆనందం, ఆరోగ్యం సహకారం అవుతుందని, శరీరం ఆరోగ్యంగా దృఢంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని అన్నారు. యువత సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చుననీ అన్నారు. ఈ కార్యక్రమానికి మాకు సహకరించిన పోలీస్ అధికారులకు, ఈశ్వర్ కన్స్ట్రక్షన్స్ ఈశ్వర్ కు ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం, ప్రథమ బహుమతి గెలిచిన కే సంతోష్ కుమార్ (శ్రీకాకుళం) 3000/-షీల్డ్, ద్వితీయ బహుమతి గెలిచిన ఎస్వీఆర్కే కాలేజ్ మోక్ష (టెక్కలి) 2500/-షీల్డ్, తృతీయ బహుమతి గెలిచిన కె నరేందర్ (యూటర్న్ ఫిజికల్ అకాడమీ విజయనగరం)2000/-షీల్డ్, నాలుగో బహుమతి గెలిచిన స్మై (యూటర్న్ ఫిజికల్ అకాడమీ విజయనగరం)1500/-షీల్డ్, 5వ బహుమతి గెలిచిన ఎస్వీఆర్కే కాలేజ్ విద్యార్థి(టెక్కలి) 1000/-షీల్డ్ గెలుపొందిన యువతకి నిర్వాహకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

వాగు పొంగి ప్రవహించేటప్పుడు దాటే ప్రయత్నం చేయొద్దు

- ఏఎస్పి ఆదేశాలు ఆదేశాలతో పోలీసు సిబ్బంది అప్రమత్తత
- కోతకు గురైన వాగు రోడ్డు తక్షణమే మరమ్మతు చేయాలి
- వరదపోటుతో నలబై గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న కారణంగామన్యం గ్రామాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. రహదారులపై నీరు ప్రవహిస్తూ కొన్ని గ్రామాలకు కొద్ది గంటల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయి. మండలంలోని అన్నవరం వాగు హెచ్చరిక స్థాయి దాటి రోడ్డు పై ప్రవహించింది. దీంతో పలు గ్రామాలకు కొద్ది గంటలపాటు రాకపోకలు స్తంభించిపోయాయి. చింతూరు ఐటిడిఏ పిఓ, చింతూరుఏ ఎస్పీ, వారి సిబ్బందితో ఆదివారం అన్నవరం వాగులు పరిశీలించారు. ఏఎస్పి ఆదేశాలతో మండలంలోని పోలీసు సిబ్బంది లోతట్టు ప్రాంతాలు ప్రజలను అప్రమత్తం చేశారు.అన్నవరం వాగు వరద ఉధృతి తగ్గే వరకు పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అధిక వర్షాలు కురుస్తున్న సమయాల్లో చేపలు వేటకు , ఇతర పనుల నిమిత్తం వాగులు వద్దకు వెళ్లొద్దని చింతూరు ఎ.ఎస్.పి సూచించారు. జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ పూనమ్ సరోజిని మాట్లాడుతూ కోతకు గురైన అన్నవారం వాగు రోడ్డు తక్షణమే మరమ్మతు నిమిత్తం జేసిబి సిద్ధంగా ఉందని వరద ఉధృతి తగ్గినా వెంటనే మట్టి కృంగ్గిన రోడ్డును మరమత్తులు చేస్తామన్నారు. ఇప్పటికే వరద వలన వాగు లోలేవల్ వంతెనపై చెత్త, నీటి ఉధృతికి కొట్టుకొని వచ్చిన కొమ్మలు జెసిబి సాయంతో తొలగించమని వారు అన్నారు.అన్నవరం వాగు ను చింతూరు ఐటిడిఏ పిఓ పరిశీలించారు ఈ



సందర్భంగా గ్రామస్తులు పిఓ తో వారి సమస్యలను పంచుకున్నారు. వరద పోటు తో రాత్రి నలభై గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు నిలిచిపోయాయని అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చర్యలు చేపట్టాలని , ఇప్పటికే రోడ్డు పక్కకు మట్టి కృంగి ప్రమాధకరంగా ఉందని అన్నారు. స్పందించిన పీవో మాట్లాడుతూ వరద తగ్గినా వెంటనే మరమ్మతు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు వచ్చే అవకాశం రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో ఫణేంద్ర, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీటీసీ పుణెం ప్రదీప్, నాయకులు బిరక సూర్య ప్రకాష్ రావు,బొర్రా నరేష్, పోలీసులు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు డంప్ స్వాధీనం

విశాలాంధ్ర-సీలేరు... ఏఓబిలో మావోయిస్టుల డంపును ఒడిస్సా బిఎస్ఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నారు. డంపులో పేలుడు పదార్థాలు మావోయిస్టులకు చెందిన అనేక వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన దంపు ఉందని బిఎస్ఎఫ్ బలగాలకు సమాచారం అందింది. ఒడిస్సాలోని బోడిగెట్టలో గల 142 బిఎస్ఎఫ్ బెటాలియన్ జవాన్లు కలిమెళా పోలీస్ స్టేషన్ పరిధి బెజ్జంగివాడ, దయాల్ తుంగీ అటవీ ప్రాంతంలో బిఎస్ఎఫ్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు. పెద్ద బండ రాళ్ళ సందులో మావోయిస్టులు దాచిన పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రి ని బిఎస్ఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ డంపులో స్టీల్ క్యారేజీ ఐడి బాంబులు రెండు, జెలిటీన్ స్టిక్స్62, ఎక్సైడ్ బ్యాటరీలు రెండు, 11 టోపీలు, 39 విజిల్స్, షోల్డర్ ర్యాంక్ స్టార్స్ 26, ఎలక్ట్రికల్ వైర్, రేడియో యాంటీనాలు, మావోయిస్టు బ్యానర్, కరపత్రాలు ఇతర సామాగ్రి ఉన్నాయి.

అనారోగ్యం వస్తే డోలి మోతలే శరణ్యం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ ములసలవీధి గ్రామానికి చెందిన శెట్టి సన్యాసిపడాల్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో గ్రామంలో సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో డోలి మోతల ద్వారా దారకొండ పిహెచ్‌సికి తరలించారు. తక్షణమే ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

ఏరియా హాస్పిటల్‌కూ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ మంజూరు

విశాలాంధ్ర-సీతంపేట : ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం రోగులకు అన్నిరకాల వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టతో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో సీతంపేట ఏరియా ఆసుపత్రి కి ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ మంజూరు ద్వారా మరిన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఆస్పత్రిలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వైద్యా ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ యూనిట్స్ మంజూరు చేయడం ద్వారా మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

కొత్తవలసలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలోని కొత్తవలస గ్రామంలో శ్రీకాకుళం పట్టణానికి చెందిన ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరా లజీ వైద్యురాలు డాక్టర్ గురుగుబెల్లి యమునారాణి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు దానేటి ధరణిష్ బాబు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరాల వ్యాధిగ్రస్తులు గ్యాస్ట్రిక్ ఇతర వ్యాధిగ్రస్తులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అంద జేశారు. బిపి షుగర్ పరీక్ష నిర్వహించి మందు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సంకల్పంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ లో 250 మందికి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందుల అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గురుగుబెల్లి అప్పలనాయుడు, జి రమణ రావు, ఎంపీటీసీ ప్రతినిధి కె సన్యాసిరావు, శేఖర్, మన్మధరావు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదాన సేవలతోనే ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పొందూరు: ప్రజా సేవకే అంకితమై, జనం కోసం ప్రత్యేక ప్రాధాన్యాతనిచ్చే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినానికి సేవా కార్యక్రమాల తోనే శుబాకాంక్షలు తెలియజేయడం అదృష్టమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆదివారం మండలం లోలుగు గ్రామంలో నిర్వహించిన మెగారక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లా డ్డారు. అధికారంలోకి రాకముందే సేవలకోసం తపించి సొంత నిధులను ఖర్చు చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ రక్తదాన శబిరంలో 50 మంది జనసైనికులు రక్తతదానం చేశారు. రక్తదానం చేసిన జనసైనికులకు, యువతకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జి పేడాడ రామ్మోహన్. జిల్లా జనసేన కార్యదర్శి కొంచాడ చిన్నంనాయుడు, మండల అధ్యక్షుడు వై. రమణ, ముళ్ల హరనాద్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టి మాకివలసలో పాఠశాలను పునః ప్రారంభించండి

ఎమ్మెల్యేకి ప్రజల విజ్ఞప్తి

విశాలాంధ్ర-జలుమూరు : కొండ కోనల్లో అడవి ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనుల కోసం దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత ప్రభుత్వం ఎత్తివేసిందని నేడు ఇక్కడ ఉన్న పిల్లలు కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లలేక విద్యకు దూరమవు తున్నారని కనుక పాలకులు పరిశీలించి మర్రివలస పంచాయతీ ఎస్టీ మాకివలస గ్రామంలో ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని ఆ గ్రామ ఆదివాసీలు కోరారు. గతంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు ఉండేవారని ఇప్పుడు పాఠశాల లేకపోవడంతో చిన్న పిల్లలు చుట్టూ వాగులు, వంకలు దాటి వెళ్లలేక చదువుకు దూరం అయిపోయారని వాపోతున్నారు. గిరిజన ప్రాంతాలను గుర్తించి గిరిజన విద్యాభివృద్ధికి సహకరించి పాఠశాల పునః ప్రారంభించాలని వారు కోరారు.

చెట్లను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి

మానవతా సేవా సంస్థ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వృక్షో రక్షతి, రక్షితః అన్న పదానికి మనమంతా కట్టుబడిఉండాలని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని, మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో నగరంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్నీ ప్రారంభించి సభ్యులు మాట్లాడుతూ మానవతా సంస్థ నైతిక విలువలతో కూడిన నవసమాజ నిర్మాణం కోసం కృషిచేస్తుందని, సంస్థను సమర్ధవంతంగా తీర్చిదిద్ది, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అందరం కలసి శాంతి సమాజ నిర్మాణంలో భాగమై, శ్రీకాకుళం జిల్లాను, కాలుష్యరహిత భూతం నుండి కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు వెళ్దామన్నారు. ఇందులో భాగంగా నగరంలో ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి వాటి పరిరక్షణను కూడా బాధ్యతతో నిర్వహిస్తామన్నారు. ఈ మహోత్తర కార్యక్రమంలో అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్, సెక్రటరీ టేకి శ్రీనివాస్, ట్రెజరర్ సింగూరు ప్రవీణ్ కుమార్, అరుణ కుమారి, చైర్మన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి, సభ్యులు రజినీకాంత్, పార్వతీశం, బరాటం లక్ష్మణరావు, తర్లాడ అప్పలనాయుడు, బ్రహ్మకుమారి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానమే కావాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఉద్యోగులు సి.పి.ఎస్ విధానాన్నే తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే దానికి కాస్త మెరుగులు దిద్ది కేంద్ర ప్రభుత్వం యూ.పి.ఎస్ విధానాన్ని తెరపైకి తెచ్చి కొత్త నాటకాన్ని ప్రారంభించిందని ఏ.పి.టి.ఎఫ్ తీవ్రం ఆక్షేపించింది. ఏ.పి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి చాణక్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తహశిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. సి.పి.ఎస్‌ను రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1ని తామంతా చీకటిదినంగా నిర్వహించుకుంటున్నామని, పి.పి.ఎస్ పై పోరాడుతున్న ఉద్యోగ సంఘాల ఆవేదనను ధృవీకరిస్తూ యు.పి.ఎస్‌ను తేవడంతో సి.పి.ఎస్ ద్వారా ఉద్యోగులకు బద్రత లేని అంశం స్పష్టమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో జి.పి.ఎస్ పేరిట హడావిడి చేసారని, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులు మనోభావాలకు విలువిచ్చి పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, పాపారావు, శ్రీధర్, రమేష్, సుల్తానా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

మందస పాఠశాల అభివృద్ధికి 2.5 లక్షల విరాళం

విశాలాంధ్ర-మందస: విద్యార్థి దశలో తాము చదువుకున్న పాఠశాల పునః నిర్మాణానికి తమ వంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు పూర్వ విద్యార్థులు. శతాబ్దం కిందట నిర్మించిన మందస శ్రీ రాజా శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిలావస్థకు చేరుకోవడంతో దానిని పునర్నిర్మాణం కొరకు పూర్వ విద్యార్థులు ఏకమై నూతన భవన నిర్మాణానికి చేయూతనిస్తున్నారు. ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని జీవితాలు గడుపుకుంటున్న పూర్వ విద్యార్థులు ఇప్పటికీ పాఠశాలను మర్చిపోలేక పోతున్నారు. తమ వంతు సాయం అందించేందుకు 1990-91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు రెండు లక్షల 5 వేల రూపాయలను విరాళంగా కమిటీ సభ్యులకు ఆదివారం అందజేసి మిగతా దాతలకు ఆదర్శంగా నిలిచారు.

ప్రబోధ్ సేవా సమితి ఆధ్వర్యంలో పల్లకి ఊరేగింపు

విశాలాంధ్ర-జలుమూరు: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సారవకోట మండలం సత్రం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రారంభమైన వేడుకలు సోమవారం ముగింపు కార్యక్రమం కోసం సత్రం శాఖ పలు ఏర్పాట్లు చేస్తుంది. సోమవారం ఉదయం ఏడు గంటలకు పూజా కార్యక్రమం అనంతరం గ్రామంలో స్వామివారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సత్రం శాఖ తెలిపింది.

కొండ రహదారిలో బండరాళ్ల తొలగింపు

రాత్రిపూట ప్రయాణాలు మానుకోవాలని సూచిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి-నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లంబసింగి కొండ (ఘాట్ రోడ్డు) రహదారిలో కొండ చర్యలు విరిగిపడి బండ రాళ్లు రహదారిపైకి రావడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. జెసిబి సహాయంతో రహదారిపై ఉన్న బండ రాళ్లను తొలగించి రహదారిపై చేరిన బండరాళ్ల సమస్యను పరిష్కరించారు. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అల్పపీడన ప్రభావంతో గడచిన నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొండ రహదారి కోతకు గురికావడంతో ఎత్తైన ప్రదేశంలో ఉన్న బండరాళ్లు రహదారిపైకి దొర్లి వస్తున్న తరుణంలో లంబసింగి కొండ రహదారిలో రాత్రిపూట ప్రయాణాలు మానుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఘనంగా ఎస్‌బిఐ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-సోంపేట: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సోంపేట శాఖలో ఎస్‌బిఐ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలిండియా స్టేట్‌బ్యాంక్ స్టాఫ్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియర్ అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్ విశాఖపట్నం మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ, కామ్రేడ్ సుష్మ పిలుపు మేరకు శ్రీకాకుళం రీజనల్ సెక్రటరీ కామ్రేడ్ కె.సిహెచ్.వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్‌బ్యాంక్ ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉత్సవంలో పాల్గొని కేక్ కట్ చేసి ఆనందాలను పంచుకున్నారు. ముఖ్య అతిథిగా స్టేట్‌బ్యాంక్ రీజనల్ మేనేజర్ అబ్దుల్ అసీబ్ అమీర్, స్థానిక చీఫ్ మేనేజర్ ప్రసాదరావు, సెక్రటరీ కృష్ణ కిషోర్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కామ్రేడ్ బాపయ్య పంతులు, స్టేట్‌బ్యాంక్ పెన్షనర్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోని దిశ నిర్దేశం చేసుకోవాలి

- కరస్పాండెంట్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి: ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే దిశ నిర్దేశం చేసుకోవాలి తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని శ్రీ కళ్యాణి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి జూనియర్ కాలేజ్ లో ఫేర్వెల్ డే ఫంక్షన్ శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్రావు అధ్యక్షతన శ్రీ కళ్యాణి కళావేదికలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ లోల్ల రాజేష్, మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాజేష్ తండ్రి, శ్రీ కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫౌండర్ కీర్తిశేషులు లోల్ల నారాయణమూర్తి చిత్రపటంకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రాజేష్, మండల విద్యాశాఖ అధికారి ధనుంజయం మజ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే గోల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మన ప్రాంత విద్యార్థులు జేఈఈ, ఐటి లో మంచి ర్యాంకులు సాధించి ఉద్దాన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండి బిందు మాధవి, శ్రీ కళ్యాణి స్కూల్ డైరెక్టర్ రమేష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలు పరిశీలించిన లయన్స్ క్లబ్ సెంట్రల్ బృందం

విశాలాంధ్ర-శ్రీకాకుళం గార: విపత్కర పరిస్థితులలో లయన్స్ క్లబ్ సెంట్రల్ అండగా ఉంటుందని లయన్స్ క్లబ్ సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువ నాయకులు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా గనగలవానిపేట గ్రామంలో లోతట్టు ప్రాంతాలను లయన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యులు పరిశీలించామని, వారికి తీసుకోవలసిన జాగ్రత్తలను చెప్పి, సహాయం కొరకు చరవాణి నంబర్లను సైతం ఇచ్చామన్నారు. అక్కడ వుండే గ్రామస్థులకు మందులను పాలు, బిస్కెట్, అరటిపళ్ళను అందించామని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహకారంతో లైన్స్ క్లబ్ సెంట్రల్ కు అందించిన అంబులెన్సులో లోతట్టు ప్రాంతాలను సందర్శించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. అనంతరం స్థానిక ఎంపిటిసికి, గ్రామస్థులకు తగు సూచనలను అందించి అవసరమైతే సహాయక చర్యలలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

అధ్వానంగా బుడితి హై స్కూల్ మైదాన ప్రాంతం

నేలకొరిగిన రక్షణ గోడ

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండలం గుడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం చిన్నపాటి వర్షం వచ్చిన నీటితో మునిగిపోతుంది పాఠశాల భవనాలకు పిల్లలు చేరాలన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి చినుకులు కురిసిన నీరు చేరడంతో ఆటలకు ఇబ్బంది గదిలోకి వెళ్లేందుకు ఇబ్బంది కలుగుతుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తపరిచారు. పాఠశాల ఆవరణలో వేల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు ఏర్పాటు చేస్తే రక్షణ గోడ లేనందున అవి నాశనమైనట్లు స్థానిక సర్పంచ్ పి శంకర్రావు తెలిపారు. పాఠశాల మైదానం అభివృద్ధి రక్షణ గోడ కోసం స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తిదృష్టికి తీసుకువెళ్లగా కొద్ది రోజుల్లో హైస్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని సర్పంచ్ శంకర్రావు తెలిపారు. ఎంతో పురాతన పేరుగాంచిన హైస్కూల్ అని ఇందులో ఎంతో మంది మేధావులు ప్రజాప్రతినిధులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారని శంకర్ రావు గుర్తు చేశారు. విద్యాలయం అభివృద్ధి చెందుతే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లునని సర్పంచ్ స్పష్టం చేశారు.

ఉపాధి అక్రమార్కులపై చర్యలు షురూ

- సైలాడ ఎఫ్ ఎ అవుట్ - 5న ఎఫ్ ఏ లకు పిడి విచారణ

విశాలాంధ్ర-ఆమదాలవలస: గ్రామీణ ప్రాంత ప్రజలకు వలసల నివా రణ చేసేందుకు ఉపాధి కల్పనలో భాగం గా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులను మంజూరు చేసి కాలువలు బాగు చేసి గ్రా మీణ కూలీలకు ఉపాధి కల్పించడం ల క్ష్యంగా పథకాన్ని ప్రభుత్వ అమలు చే సింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం పథకం అమలు చేసినప్పటికీ కొందరు అక్రమార్కులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించి నిధులను దోచు కున్నారన్న విమర్శలు వచ్చాయి. సై లాడ ఫీల్డ్ అసిస్టెంట్ 80 లక్షలు వరకు వేతన దారుల కష్టాలతో పాటు ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారన్న అభియోగంపై ఆగస్టు మొదటి వారంలో విచారణ జరి పారు. విచారణలో 80% అంశాలు వేత న దారులు విచారణ అధికారులు ముం దు వెల్లడించారు. దీంతో అతను వద్ద ఉ న్న రికార్డులు అందించాలని ఉన్నతాధి కారుల ఆదేశాలతో స్థానిక ఈసీ నోటీసు లు జారీ చేయవలసి ఉండగా నోటీస్ జా రీలో జాప్యం చేశారు. ఫిర్యాదులు నిలదీ యడంతో అధికారులు నోటి సమస్యను బయటపడింది. అదరా బాదర గా నోటీ స్ అందించి ఈసీ చేతులు దులుపుకు న్నారు. అప్పటికే మరి కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న అక్ర మాలపై ఫిర్యాదులు రావడంతో స్పందించిన అధి కారులు సైలాడ ఫీల్డ్ అసిస్టెంట్ ను స స్పెండ్ చేశారు. అలాగే కొత్తవలస తోటా డ ఫీల్డ్ అసిస్టెంట్ లపై విచారణ చేపట్టి ఉన్నతా ధికారులకు నివేదించారు. ఇది ఇలా ఉండగా వేదన దారులు శ్రమ దోపి డి తో పాటు ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న వారిపై సస్పెన్షన్ వేటు చాలదని దోచుకు న్న మొత్తాన్ని రికవరీ చేయాల్సిన బాధ్య త అధికారులపై ఉన్నది. అయితే విచా రణ సమయంలో దోచుకున్న మొత్తం లో అందరికీ వాటాలు ఉన్నాయన్న విమర్శ లు రావడంతో అధికారులు ఫీల్డ్ అసి స్టెంట్ ను సస్పెండ్ చేసి చేతులు దులు పేసుకున్నారన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. తోటాడ ఫీల్డ్ అసిస్టెంట్ నాలుగు ఐదు ఆరు నెలల్లో పనులు జరగకుండానే జరిగినట్టు మస్తర్లు వేసుకుని దోచుకున్నా రని ఆరోపణ పై విచారణ చేపట్టిన అధి కారులు ఆ సమయ ములో టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ, ఏపీవోలను బాధ్యుల ను చేయవలసి ఉండగా తూతూ మంత్ర విచారణతో మమా అనిపించారు. ఇది ఇలా ఉండగా కొత్తవలస ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త తరహా వివాదానికి తెర లేపారు. తప్పుడు మస్తర్ల తోపాటు తన ఇష్టాను సారం జాబు కార్డులు తయారుచేసి దోచు కున్నారని, విద్యార్హతలు ధ్రువీకరణ త ప్పుడు పత్రాలు అందించి మోసగించా రన్న ఆరోపణపై విచారణ చేశారు. విచా రణ సమయం లో ఫిర్యాదుదారులు సమాచా రాన్ని ధ్రువీకరించినప్పటికీ ఉపాధి హామీ పథకం అధికారుల కను సన్నులలోనే దిగువ స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నా యి. ఏది ఏమైనప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై ఫిర్యాదుదారులు ఇచ్చిన అంశాలను ఉన్నతాధికారులకు విచారణ అధికారు లు నివేదించాల్సి ఉంది.

5న డ్వామా పిడి ముందర ఎఫ్ఏల విచారణ...

సెప్టెంబర్ 5వ తేదీన అవినీతి ఆరోపణ లు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లు డ్వా మా పిడిం ఎదుట విచారణకు హాజరు కావాలని ఇప్పటికే వారికి అందించిన నో టీసుల్లో ఏపీడీలు సమాచారాన్ని అందిం చారు. స్థానిక విచారణలో సైలాడ ఫీల్డ్ అసిస్టెంట్ 1,35,000 వరకు అక్రమాలకు పాల్పడ్డారని వేతనదారుల నివేదిక ద్వా రా అధికారులు వెల్లడించారు. అలాగే తోటాడ ఎఫ్ ఏ మూడు నెలలపాటు పనులు జరగకుండా వేసే మస్టర్లను నిర్ధారించడంలో అధికారులు విఫల మయ్యారు. కొత్తవలస ఫీల్డ్ అసిస్టెంట్ తప్పుడు విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల ద్వారా విధులు నిర్వహిస్తున్నారని అం శంపైనే విచారణ చేపట్టారు. నోటీసులు అందుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తిరిగి ఐదో తేదీన పిడి వద్ద చ విచారణలో పాల్గొం టారు. ఇప్పటికే ఎవరికి వారిగా మంత నాలు చేసుకొని వారి అధికారానికి లే కుండా ఏర్పాట్లు చేసుకున్నారు. అందు కు స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ అధికారులే సహకరించినట్లు తెలిసింది. ఈ సహకా రానికి కొంత మొత్తాన్ని చేతులు మారిన ట్లు ఆరోపణలు ఉన్నాయి.

అవినీతిలో అందరూ భాగస్వాములే... ఉపాధి హామీ పథకం అమలు తీరులో జరుగుతున్న అక్రమాలు, అవినీతిలో అందరూ భాగస్వాము లేనని కొంతమం ది ఫీల్డ్ అసిస్టెంట్లు బహిరంగంగానే విమ ర్శిస్తున్నారు. మేం వేసే మస్టర్లు ఒక టీ ఏ పరిశీలించాలి, ఆ ప్రాంతంలో జరిగిన పనులకు ఒక ఈసీ అంచనా వేయాలి, అంచనా మేరకు జరిగిన పనులు కు సంబంధించి మొత్తాన్ని వేతన దారులకు వారి వారి ఖాతాల్లో జమ చేసే విధంగా ఆఫీస్ సిబ్బందితోపాటు ఏపీవో చూడాలి అంటే ఈ మొత్తాలు ఎంతమంది ఖాతా లో జమవు తున్నాయో పరిశీలించ వల సిన అవసరం విచారణ అధికారులపై ఉంది. సోషల్ ఆడిట్ సమయంలో కూ డా జరుగుతున్న తప్పులు ఉన్నతాధి కారులకు తెలియదా అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పేదవారి వల సలు నివారించి ఉపాధి కల్పించే దిశగా నిధులు మంజూరు చేస్తుంటే వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా దుర్వినియో గం చేయిస్తూ ఉన్నతాధికారుల పబ్బం గడుపుతున్నారన్న విమర్శలు లేకపో లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూ రు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అజ మాయిషి ఈ అధికారులపై తగ్గుతుంది దీంతో వారి ఇష్టానుసారం వ్యవహరి స్తున్నారన్న వాదన వినిపిస్తుంది. ప్రభు త్వ ధనాన్ని దుర్వినియోగం చేసే ఏ ఒక్క అధికారి అయిన విచారణకు బాధ్యుడని అని గ్రహించాల్సి ఉంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టి దోషులను శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పేపర్ బాయ్ల కష్టాలు'

విశాలాంధ్ర-టెక్కలి: తెల్లవారి వేకువజామున కోడి కూయక ముందే ఇంటి ఇంటికి సమాజ సమాచారాన్ని చరవేస్తాడు పేపర్ బాయ్. జోరు వానలో, వణికిస్తు కురిసే మంచులో, కాలం ఏదైనా, సమాజానికి కనిపించకుండా సైకిల్ పై వచ్చి ప్రతిరోజు నూతన సమాచారాన్ని అందించే తొలి వ్యక్తి పేపర్ బాయ్. పేపర్ బాయ్ పని అంటే ఏదో పేపర్లు తీసుకొని ఉదయం కాకముందే ఇల్లిల్లా వద్ద వేసి వెళ్లిపోతారని అందరూ అనుకుంటారు. కానీ, ఆ పేపర్ బాయ్ కష్టాలు అన్ని ఇన్ని కావు... ప్రతిరోజు తెల్లవారి జామున 4:00 గంటలకు ముందే పేపర్ బాయిలు అరకొర నిద్దరతో లేచి సైకిల్ పై ఇంటి నుండి బయలుదేరి పేపర్ పాయింట్లకు చేరుకుంటారు. ఇక అక్కడ నుండి మొదలవుతుంది వాళ్లకి ప్రతిరోజు ఏజెంట్లు చూపించిన ఇల్లులకు సరిపడ పేపర్లు సరి చేసుకుని వాటిని సైకిళ్లు పై పట్టుకుని ఇంటింటికి పేపర్ ని పంచుకుంటూ వెళ్తుంటారు. కానీ కొన్ని రోజులు మాత్రం చాలా కష్టాలు పడుతుంటారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తే వారి కష్టాలు ఇన్ని అన్ని కావు. ఉదయం పేపర్ వేసే సమయానికి వర్షం పడితే పేపర్ ఎలా ఇంటింటికి చేర్చాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతుంటారు. వర్షంలో పేపర్లు తడవకుండా దొరికిన కవర్లు అన్నిటిని పేపర్లకు చుట్టీ, వారు వర్షములో తడుస్తూ సైకిల్ను తొక్కుతూ తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఒక్కొక్కసారి పేపర్ వేసే క్రమంలో సైకిల్ మరమ్మతులకు గురైతే వారి కష్టాలు అప్పుడు మరీ గమనియం. సమయానికి ఖాతాదారులకి పత్రికను అందించకపోతే ఖాతాదారులు ఎక్కడ ఏజెంట్లకు ఫోన్ చేస్తారోనని ఒకపక్క భయపడుతూ మరోపక్క ఆ సైకిల్ ను అక్కడ వదిలిపెట్టి కాలినడకతో పరుగులు తీసే రోజులు కూడా ఎన్నో ఉన్నాయంట. పోనీ ఇన్ని కష్టాలు ఎదుర్కొంటున్న చివరికి వచ్చేసరికి ఖాతాదారులు సకాలంలో పేపర్ చందాలు ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది సరైన సమయానికి డబ్బులు ఇస్తే వాటిని ఏజెంట్లకు అందజేస్తున్నారంట. ఏజెంట్లు ఇచ్చిన డబ్బులు చాలీచాలక పేపర్ బాయ్ లు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏజెంట్లు గుండెల్లో గుబేలులి ప్రతి పత్రికకు సంబంధించిన ఒక ఏజెంట్ను పత్రికా యాజమాన్యం నియమిస్తుంది. ఆ ఏజెంట్లు వారికి సంబంధించిన పత్రికలు ఖాతాదారులు ఇంటి వద్దకు చేర్చడానికి కొంతమంది పేపర్ బాయ్స్ ను పెట్టుకుంటారు. అయితే ప్రతిరోజు ఆ పేపర్ బాయ్స్ వస్తే ఏజెంట్లకు పండగే. కానీ, ఒకొక్క రోజు పేపర్ బాయ్స్ సమయానికి రాక, ఏజెంట్లకు సమాచారం ఇవ్వక సెలవు పెడితే అప్పుడు ఏజెంట్లు గుండెల్లో గుబేళ్లు మొదలవుతుంది. ఎందుకంటే ఒక్క పేపర్ బాయ్ రాకపోతే ఆరోజు ఆ సంబంధిత వీధులన్నీ ఏజెంట్లే తిరిగి సమయానికి ఖాతాదారులు ఇంటి వద్దకు పత్రికా పేపర్లు చేరవేయాలి. కానీ ఇంత చేసినప్పటికీ ఖాతాదారులు కొంతమంది సకాలంలో డబ్బులు చెల్లించక, మరికొంతమంది చందాలు ఇవ్వక, మిగిలిన పేపర్లు అన్సోల్డ్ షాపులకి ఇచ్చిన అవి చల్లక అనేక ఇబ్బందులు పెడుతున్నారు. ఇవన్నీటిని తట్టుకొని చాలీచాలని డబ్బుతో ఆ పేపర్ బాయ్స్ కు జీతాలు చెల్లించుకుంటూ సాగిపోతున్నారు.

మూలపడిన 'చెత్త నుండి సంపద' తయారీ కేంద్రాలు

గత ఐదేళ్ళలో కేంద్రాలను నిర్వీర్యం చేసిన 'వైసిపి' ప్రభుత్వం

విశాలాంధ్ర-నరసన్నపేట: గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వ హాయాంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు మూలనపడ్డాయి. చెత్త నుండి సంపద సృష్టించాలనే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలకు గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం నిధులు విదల్చకపోవటంతో వర్మీ కంపోస్ట్ యూనిట్లు, పొడి, తడి చెత్తను వేరు చేసే యంత్రాలు తుప్పుపట్టాయి. రాష్ట్ర విభజన అనంతరం 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం పర్యావరణాన్ని, పారిశుధ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా 2018వ సంవత్సరం జూన్ నెల, 6వ తేదీన నాటి శ్రీకాకుళం ఎం.పి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు ముఖ్య అతిథిగా, నాటి నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, సభాధ్యక్షులుగా, నాటి రాష్ట్ర మంత్రివర్యులు, కింజరాపు అచ్చెన్నాయుడు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని నరసన్నపేట పట్టణ శివార్లలో ప్రారంభించారు. అయితే నాడు మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా వున్న గొద్దు చిట్టిబాబు సంపద కేంద్రంలో పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి, వానపాముల ద్వారా తయారైన వర్మీ కంపోస్ట్‌ను సిక్కోలు గోల్డ్ పేరుతో సేంద్రియ ఎరువును తయారు చేసి, రైతాంగానికి అందచేయటమే గాక, కేంద్రం ఆవరణలో కూరగాయలను పండించారు. 2019వ సంవత్సరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కేంద్రాలను పట్టించికోకపోవటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వుంది. సుమారు 8.60ఎకరాల ఆవరణలో వున్న సంపద కేంద్రానికి కూటమి ప్రభుత్వం పూర్వ వైభవం కల్పిస్తే, పర్యావరణంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది.

సి పి ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధించాలి

వినతి అందజేసిన ఏపీ సిపిఎస్ ఈఏ

విశాలాంధ్ర-కవిటి: ఆంధ్రప్రదేశ్ లోని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించి సిపిఎస్ ఉద్యోగులపై బనాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ కు ఏపీ సి పీ ఎస్ ఈ ఏ, ఏపీటీఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అశోక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీరామ్ బిసాయి తో పాటు ఏపీ సిపిఎస్ ఈ ఏ, ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ విధానం అమలు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారనీ ఇదే విషయమై 2015 నుండి ఉద్యోగులందరూ ఏపీ సి పి ఎస్ ఈ ఏ సంఘంగా ఏర్పడి ఈ లోపభూయిష్టమైన సి పిఎస్ విధానము రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు కావాలని పోరాటం చేస్తున్నాం అని తెలిపారు. 2024 సాధారణ ఎన్నికల్లో సంవత్సరంలోపు ఈ సిపిఎస్ సమస్యకు పరిష్కారం చూపిస్తామని, ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పథకం తీసుకొస్తామని ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు అవ్వాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. కావున సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోడ్ మ్యాప్, చర్చల ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా కృషి చేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో మండల అధ్యక్షులు గార రాంబాబు, ప్రధాన కార్యదర్శి హిమ కుమార్, ఉపాధ్యక్షుడు నగేష్, కోశాధికారి వంశీ, జిల్లా కౌన్సిలర్ జానకిరామ్, కార్యవర్గ సభ్యులు భార్గవ్, ప్రకాష్, ఏపీటీఎఫ్ నాయకులు గోపి, ధర్మా రావు పాల్గొన్నారు.